www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక


హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 215 ఆదివారం 29- 12 - 2024 ఎడిటర్ : పి. జయరాం పేజీలు : 8 వెల : 4

## పారాసిటమాల్ ఓవర్ డోస్‌తో మహిళ మృతి





2

### జనవరి 1 నుంచి
## కొత్త టైమ్‌టేబుల్..!



తొలిఅడుగు, న్యూఢిల్లీ : కొత్త సంవత్సరంలో జనవరి 1 నుంచి నూతన టైమ్‌టేబుల్‌ను అమలు చేయనున్నట్లు భారతీయ రైల్వే విభాగం ప్రకటించింది. 2025 జనవరి 1 నుంచి కొత్త టైమ్ టేబుల్‌ను అమలు చేయనుంది. 'ట్రెయిన్ ఎట్ ఎ గ్లాన్స్' 44వ ఎడిషన్‌కు సంబంధించిన ప్రస్తుత టైమ్‌టేబుల్ 2024 డిసెంబర్ 31 వరకు అమల్లో ఉంటుంది. ఆ తర్వాత రోజు నుంచి కొత్త టైమ్‌టేబుల్ అమల్లోకి 2

## విందు ఆలస్యమైనందుకు పెళ్లి రద్దు



తొలిఅడుగు, లక్నో: విందు ఆలస్యమైనందుకు వరుడు, అతడి కుటుంబ సభ్యులు ఆగ్రహించారు. పెళ్లి రద్దు చేసుకుని వేదిక నుంచి వెళ్లిపోయారు. అనంతరం మరో అమ్మాయిని ఆ వరుడు వివాహం చేసుకున్నాడు. ఇది తెలుసుకున్న వధువు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని చందౌలీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. డిసెంబర్ 22న తన కుటుంబం, బంధువులతో కలిసి వరుడు మెహతాబ్ పెళ్లి ఊరేగింపుగా హమీద్‌పూర్ 2

### ఎయిర్‌పోర్ట్‌పై ఇజ్రాయెల్
## బాంబు దాడులు

త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ డబ్ల్యూహెచ్‌వో చీఫ్



తొలిఅడుగు డెస్క్ : ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధానోమ్ త్రుటిలో 2

### కొత్త ఏడాది నుంచి
## జనం మధ్యకు పవన్ కల్యాణ్



తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇకపై నెలకో జిల్లా చొప్పున పవన్ కల్యాణ్ పర్యటించనున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పవన్ నిర్ణయం తీసుకున్నారు. కొత్త ఏడాది నుంచి జనం మధ్యకు వెళ్లేలా పవన్ ప్రణాళికలు చేసుకున్నారు. జిల్లాల్లోని సమస్యలు, ప్రజల స్థితిగతులు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రత్యక్షంగా పరిశీలించేలా ప్లాన్ చేసుకున్నారు. ప్రజలతో నేరుగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడనున్నారు. ఆయా జిల్లాల్లో వెనుకబడిన, గ్రామీణ ప్రాంతాల్లో క్యాంప్ చేసేలా ఏర్పాట్లు చేసుకున్నారు. తన కార్యాలయ అధికారులకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కాగా పవన్ కల్యాణ్ ఇవాళ(శనివారం)కడప జిల్లాలో బిజీ బిజీగా ఉన్నారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రిమ్స్‌లో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబును డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరామర్శించారు. ఎంపీడీవోను పరామర్శించి వైసీపీ నేతల దాడికి సంబంధించి బాధితుడిని, కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుడు ఎంపీడీఓ జవహర్ బాబుకు, కుటుంబసభ్యులకు " నేనున్నాను.. ధైర్యంగా ఉండమని" పవన్ భరోసా ఇచ్చారు. 2

### ఆప్ పథకాలు ఆపేందుకు
## బీజేపీ, కాంగ్రెస్ కలిశాయి



తొలిఅడుగు, న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చీఫ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై మండిపడ్డారు. తమ పార్టీ ప్రతిపాదించిన పథకాలను ఆపేందుకు ఈ రెండు పార్టీలు కలిసి పని 2

### డిజిటల్ అరెస్ట్
## అనేదే లేదు



తొలిఅడుగు, అమరావతి : ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ అనే మాట ఎక్కువగా వినిపిస్తోంది. డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు పలువురు వ్యక్తులను బెదిరించి కోట్లు కొల్లగొడుతున్న ఘటనలు ఎక్కువవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరిణామాలపై ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పందించారు. చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనేదే 2

### పూర్తైన మాజీ ప్రధాని
## అంత్యక్రియలు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు బోధ్ నిగమ్ ఘాట్‌లో పూర్తయ్యాయి. మాజీ ప్రధానికి అధికారిక ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. ఈ క్రమంలో బోద్ నిగమ్ ఘాట్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నివాళులర్పించారు. ఆ సమయంలో మూడు సైన్యాలు మాజీ ప్రధానికి సెల్యూట్ చేశాయి. ఆ క్రమంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భౌతికకాయాన్ని త్రివర్ణ పతాకంతో కప్పి ఉంచారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉపాధ్యక్షుడు జగదీప్ ధంఖర్ బోద్, జేపీ నడ్డా సహా 2



# వాటి జోలికి వెళ్లం..



- 8 చెరువులు, 12 పార్కులను కాపాడిన హైడ్రా
- 200 ఎకరాలను కాపాడిన హైడ్రా
- హైడ్రా కూల్చివేతల వల్ల ప్రజల్లో అవగాహన
- మీడియా సమావేశంలో హైడ్రా కమిషనర్ వెల్లడి

తొలిఅడుగు, హైదరాబాద్ : హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. హైడ్రా ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడిందన్నారు. హైడ్రా చర్యల వల్ల ప్రజల్లో అక్రమ నిర్మాణాలపై అవగాహన పెరిగిందని పేర్కొన్నారు.ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన ఏర్పడిందని హర్షం వ్యక్తం చేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో చెరువులకు సరిహద్దులు,బఫర్‌జోన్‌లు నిర్ణయిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా కమిషన్ రంగనాథ్ వార్షిక మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ,ఎన్ఆర్ఎస్ఈతో సమన్వయం చేసుకుని శాటిలైట్ చిత్రాలు సేకరిస్తున్నామని వివరించారు. చెరువులకు సంబంధించి 2000 నుంచి 2024 వరకు ఉన్న చిత్రాలు సేకరిస్తున్నా మన్నారు.ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి పారదర్శకంగా, శాస్త్రీయంగా మార్కింగ్ చేస్తామని వెల్లడించారు. నాలాలకు సంబంధించి కూడా కిర్లోస్కర్‌తో సమన్వయం చేసుకుంటున్నామని చెప్పారు. హైడ్రాకు ఇప్పటివరకు 5,800 ఫిర్యాదులు వచ్చాయన్నారు. మున్సిపాలిటీలలో అనధికార నిర్మాణాలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రభుత్వ భూములకు జియో ఫెన్సింగ్ 2



# కొత్త టైమ్‌టేబుల్..!

**మొదటిపేజీ తరువాయి** వస్తుంది. 2025 నాటికి మొత్తం 136 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, రెండు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, నమో భారత్ ర్యాపిడ్ రైళ్లను ప్రారంభించాలని రైల్వే శాఖ యోచిస్తోంది. నూతన రైల్వే టైమ్‌టేబుల్‌లో ఏముంటుంది..? కొత్తగా ఎలాంటి మార్పులు వస్తాయి..? తదితర వివరాలపై స్పష్టత రావాల్సి ఉంది. సాధారణంగా రైల్వే శాఖ ప్రతి ఏడాది జూన్ 30 లోపు 'ట్రెయిన్ ఎట్ ఎ గ్లాన్స్' వర్కింగ్ టైమ్ టేబుల్‌ను విడుదల చేస్తుంది. జూలై 1 నుంచి కొత్త టైమ్ టేబుల్ అమల్లోకి వస్తుంది. అయితే ఈ ఏడాది నిబంధనలను సవరించారు. జనవరి 1 నుంచి కొత్త టైమ్ టేబుల్ అమల్లోకి వచ్చేలా ప్లాన్ చేశారు. ఇదిలావుంటే మహా కుంభమేళా 2025కు సన్నాహకంగా ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ఈ కార్యక్రమానికి హాజరయ్యే లక్షలాది మంది భక్తులకు ప్రపంచస్థాయి సౌకర్యాలను కల్పిస్తున్నది. దాదాపు 3 వేల ప్రత్యేక రైళ్లను నడపడంతోపాటు లక్ష మందికిపైగా ప్రయాణికులకు ఆశ్రయం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరి 10 నుంచి ఫిబ్రవరి 28 వరకు మహాకుంభ్ గ్రామ్‌లో బస కోసం ఆన్‌లైన్ బుకింగ్స్ అందుబాటులో ఉన్నాయి. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, టూరిజం డిపార్టుమెంట్ వెబ్‌సైట్, మహాకుంభ్ యాప్‌లో అదనపు సమాచారం అందుబాటులో ఉండటంతో.. వాటి ద్వారా సులభంగా రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉంది.

# డిజిటల్ అరెస్ట్ అనేదే లేదు

**మొదటిపేజీ తరువాయి** లేదని, అలాంటి బెదిరింపులను ఎవరూ నమ్మవద్దని స్పష్టంచేశారు. గత కొంతకాలంగా సైబర్ నేరాల సంఖ్య విపరీతంగా పెరుగుతోందని ద్వారకా తిరుమలరావు అన్నారు. ఈ ఏడాది సైబర్ క్రైమ్‌కు సంబంధించి 916 కేసులు నమోదు చేశామని డీజీపీ వెల్లడించారు. 2024లో సైబర్ నేరాల ద్వారా మోసగాళ్లు రూ.1,229 కోట్లు తస్కరించారని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర పోస్టులు పెట్టడంపై ఇప్పటిదాకా 572 కేసులు నమోదు చేశామని, ఆయా కేసుల్లో నిందితులపై రౌడీ షీట్ తరహాలో సైబర్ షీట్ తెరుస్తామని చెప్పారు. మార్చి 31 నాటికి కమాండ్ కంట్రోల్ కార్యాలయంతో 1 లక్ష సీసీ కెమెరాలను అనుసంధానం చేస్తామని తెలిపారు. ఇప్పటికే 25 వేల సీసీ కెమెరాలను వినియోగిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన 'ఈగల్' వ్యవస్థ గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ప్రజల్లోకి బలంగా వెళుతోందని చెప్పారు. గంజాయి కాకుండా ఇతర పంటలు సాగు చేయాలని గిరిజనులకు చెబుతున్నామని డీజీపీ వెల్లడించారు. ఇక దేశంలో తొలిసారిగా ఏపీలోనే 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఏలూరు జిల్లా పోలీసులు 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ప్రారంభించారని వివరించారు. నేరాల నమోదు నుంచి కేసు విచారణ వరకు 'స్మార్ట్ పోలీస్ ఏఐ' సాంకేతికత సాయం తీసుకుంటున్నట్టు వెల్లడించారు. విజయవాడలో ట్రాఫిక్, ప్రజా రద్దీ నియంత్రణకు ఏఐ సాంకేతికత ఓ అస్త్రంలా ఉపయోగపడుతుందని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రతా వలయంలోకి నకిలీ ఐపీఎస్ చొరబడడం పట్ల విచారణ జరుపుతున్నామని డీజీపీ వెల్లడించారు. భూ కబ్జాలు, ఇసుక అక్రమ తవ్వకాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పీడీ యాక్ట్ కేసులు పెడతామని తెలిపారు.

# కొత్త ఏడాది నుంచి జనం మధ్యకు పవన్ కల్యాణ్

**మొదటిపేజీ తరువాయి** అనంతరం ఉపముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అధికారులపై దాడి చేయడం వైసీపీకి కొత్త కాదని మండిపడ్డారు. ఇది వైసీపీ రాజ్యం అనుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఎంపీడీఓ జవహర్ బాబును అమానుషంగా కొట్టారని.. జవహర్ బాబుకు హైబీపీతో పాటు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని చెప్పారు. ఎవరి మీదైనా దాడి చేస్తే వైసీపీ ప్రభుత్వంలా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇష్టారాజ్యంగా అధికారులపై దాడి చేస్తే ఉపేక్షించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. ఘటనా స్థలానికి సీఐ వెళ్తే తప్ప పరిస్థితి కంట్రోల్ కాలేదని అన్నారు. అహంకారంతో దాడి చేస్తే తోలు తీసి కూర్చోపెడతామని హెచ్చరించారు. వైసీపీ నేతలకు అహంకారంతో కళ్లు నెత్తికెక్కాయని అన్నారు. ఇది కూటమి ప్రభుత్వం.. వైసీపీ కాదని గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. "మాకు మిమ్మల్ని ఎలా నియంత్రించాలో తెలుసు.. చేసి చూపిస్తాం" అని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ అని కాదు ఎవరైనా సరే ఆధిపత్య ధోరణిలో ఎవరి మీద చేసినా ఇలాగే స్పందిస్తామని అన్నారు. పరారీలో ఉన్నవారి కోసం పోలీసులు గాలిస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.

## ఆప్ పథకాలు ఆపేందుకు
# బీజేపీ, కాంగ్రెస్ కలిశాయి

**మొదటిపేజీ తరువాయి** చేస్తున్నాయని ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ప్రతిపాదించిన సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్ ఫిర్యాదు చేశారు. దీంతో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా విచారణకు ఆదేశించారు. కాగా, అరవింద్ కేజ్రీవాల్ శనివారం దీనిపై స్పందించారు. బీజేపీ, కాంగ్రెస్‌లపై మండిపడ్డారు. ఢిల్లీ ఎన్నికలకు ముందు మహిళలు, వృద్ధుల కోసం ఆప్ ప్రతిపాదించిన పథకాలను ఆపడానికి రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. 'బీజేపీకి నేరుగా వ్యవహరించే ధైర్యం లేకపోవడంతో కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్‌తో ఫిర్యాదు చేయించింది. ఆప్‌ను అడ్డుకునేందుకు కాంగ్రెస్, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయి' అని మీడియాతో అన్నారు. మరోవైపు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత మహిళలకు రూ.2,100, 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచిత వైద్యం అందిస్తామని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. ఈ రెండు పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. 'ఇప్పటికే లక్షల మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. దీనిపట్ల బీజేపీ భయాందోళనలకు గురవుతోంది' అని ఆయన విమర్శించారు.

# వాటి జోలికి వెళ్లం..

**మొదటిపేజీ తరువాయి** చేసేందుకు చర్యలు చేపట్టాము. హైడ్రా మీద దుష్ప్రచారం జరుగుతోంది. హైడ్రా అంటే కేవలం కూల్చేందుకే అన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు కాపాడటమే



హైడ్రా ప్రధాన కర్తవ్యం. హైడ్రాకు డాప్లర్ రాడార్‌ను సమకూర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. డాప్లర్ రాడార్ ఉంటే కచ్చితమైన వాతావరణ అంచనాలు సేకరిస్తాం. రంగనాథ్, హైడ్రా కమిషనర్ కొత్తగా ప్లాట్లు కొనేవారు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భూముల రక్షణతో పాటు సమర్థంగా వరద నివారణ చర్యలు చేపడతామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇప్పుడు కొత్తగా ప్లాట్లు, ప్లాట్లు కొనేవారు జాగ్రత్తగా ఉంటున్నారని ఆనందించారు. అన్నింటినీ బాగా చెక్ చేసుకొని ఇళ్లు, ప్లాట్లు కొనుకుంటున్నారని చెప్పారు. ఇళ్ల విషయంలో గతంలో కట్టిన వాటి జోలికి హైడ్రా పోదని స్పష్టం చేశారు. అధికారికమైనా, అనధికారికమైనా గతంలో నిర్మించిన ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లదని మరోసారి స్పష్టంగా చెప్పారు. అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను మాత్రం ఉపేక్షించేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు.

# విందు ఆలస్యమైనందుకు పెళ్లి రద్దు

**మొదటిపేజీ తరువాయి** గ్రామానికి చేరుకున్నాడు. అయితే పెళ్లి భోజనం జాప్యం, రోటీలు ఆలస్యంగా వడ్డించడంపై వరుడు, అతడి కుటుంబ సభ్యులు ఆగ్రహించారు. వారికి నచ్చజెప్పేందుకు వధువు కుటుంబం ప్రయత్నించినప్పటికీ వినిపించుకోలేదు. పెళ్లి మధ్యలోనే అక్కడి నుంచి వెళ్ళిపోయారు. కాగా, అదృశ్యమైన వరుడు మెహతాబ్ ఆ రాత్రి బంధువైన మరో మహిళను పెళ్లి చేసుకున్నాడు. ఈ విషయం తెలిసి వధువు కుటుంబం ఆగ్రహించింది. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో డిసెంబర్ 24న జిల్లా ఎస్పీని కలిశారు. పెళ్లి కోసం ఏడు లక్షలు ఖర్చు చేశామని, వరుడికి కట్నంగా రూ.1.5 లక్షలు ఇచ్చినట్లు ఆరోపించారు. పెళ్లిని మధ్యలో వదిలేసి మరో మహిళను పెళ్లాడిన వరుడు మెహతాబ్, అతడి కుటుంబంపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలని ఎస్పీని కోరారు.

# పూర్తైన మాజీ ప్రధాని అంత్యక్రియలు

**మొదటిపేజీ తరువాయి** పలువురు నేతలు హాజరై నివాళులు అర్పించారు. ఆర్మీ ఫిరంగి రైలులో పార్థివ దేహాన్ని నిగంబోధ్ ఘాట్‌కు తరలించారు. రాహుల్ గాంధీ మృతదేహంతో వాహనంలో కూర్చుని అక్కడకు వచ్చి నివాళులు అర్పించారు. ఘాట్ వద్ద కాంగ్రెస్ చీఫ్ ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సహా పలువురు కాంగ్రెస్ నేతలు హాజరై నివాళులర్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల నిమిత్తం భూటాన్ రాజు, మారిషస్ విదేశాంగ మంత్రి భారత్ చేరుకున్నారు. అంతకుముందు శుక్రవారం ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము సహా దేశంలోని నాయకులందరూ ఆయన నివాసంలో నివాళులర్పించారు.

# ఎయిర్‌పోర్ట్‌పై ఇజ్రాయెల్ బాంబు దాడులు

**మొదటిపేజీ తరువాయి** ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. యెమెన్‌లోని సనా అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం ఎక్కేందుకు వేచి ఉండగా వైమానిక బాంబు దాడి జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో విమానాశ్రయంలో ఉన్న టెడ్రోస్ ప్రాణాలతో బయటపడ్డారు. కాగా, ఖైదీల విడుదలపై చర్చలు, యెమెన్‌లో ఆరోగ్యం, మానవతా పరిస్థితులను అంచనా వేసేందుకు టెడ్రోస్ ఐక్యరాజ్యసమితికి చెందిన ఉద్యోగులతో కలిసి అక్కడికి వెళ్లారు. చర్చల అనంతరం తిరుగు ప్రయాణంలో విమానం కోసం సనా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆ సమయంలో విమానాశ్రయంపై ఇజ్రాయెల్ వైమానికి బాంబు దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు.

# పారాసిటమాల్ ఓవర్ డోస్‌తో మహిళ మృతి




తొలిఅడుగు డెస్క్ : అనారోగ్యంతో దవాఖానకు వచ్చిన ఓ 30 మహిళ పారాసిటమాల్ ఓవర్‌డోస్ అవ్వటం వల్ల మరణించింది. బ్రిటన్‌లోని విడ్నెస్ పట్టణంలో 19 ఏప్రిల్ 2017న చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. మృతి చెందిన లారా హిగ్గిసన్(30)కు ఇద్దరు పిల్లలు, భర్త ఉన్నారు. 'న్యుమోనియా'బారిన పడ్డ ఆమె చికిత్స కోసం 5 ఏప్రిల్ 2017న దవాఖానలో చేరింది. ప్రతిరోజూ పారాసిటమాల్ డోస్‌ను పెంచుతూ ఆమెకు చేసిన చికిత్స వికటించిన సంగతి వైద్యులు ఆలస్యంగా గుర్తించారు. దీనికి విరుగుడుగా యాంటీ డోస్ ఇచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. బాధిత మహిళ శరీరంలోని కీలక అవయాలు దెబ్బతిని మరణానికి దారి తీసిందని వైద్య వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై వైద్య అధికారులు దర్యాప్తు చేపట్టారు. లారా హిగ్గిసన్ 5 అడుగుల ఎత్తు, 40 కిలోల బరువు మాత్రమే ఉన్నారని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా 'పారసిటమాల్' అధిక మొత్తంలో ఇవ్వటం..మరణానికి దారి తీసిందని వైద్య నిపుణులు భావిస్తున్నారు.

# మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

**– పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



తొలి అడుగు, పాల్వంచ, డిసెంబర్ 28 : పాల్వంచ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సత్యసాయి గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి ఈ మహిళా శక్తి క్యాంటీన్ లో దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, గతంలో డ్వాక్రా మహిళా సంఘాలు అక్కచెల్లెమ్మలకు 0% వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీదేనని గుర్తు చేశారు. నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి తొలి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి, గృహలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళ అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు, మహిళా సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వంగ రాజేశ్వర్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల అందజేత.



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 28 : దాతలు ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న సహాయ సహకారాలు ఎంతో అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం జేపీ తండా ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి పుట్టినరోజు కానుకగా 40 మంది విద్యార్థులకు సుమారు 20 వేల రూపాయల విలువ గల స్పోర్ట్స్ డ్రెస్సులను తాజా, మాజీ సర్పంచ్ భూక్యా భిక్షపతి నాయక్, పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి ఎంఈఓ దేశి రెడ్డి శనివారం విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు దాతల సహకారం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు వంగ రాజేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవలు అమోఘమని, అడగగానే తన స్వంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులకు 20 వేల రూపాయలతో స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేయడం అతని సేవాభావానికి నిదర్శనమని తెలిపారు. వంగ రాజేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవలు, నిరుపేదలకు అందిస్తున్న సహాయ సహకారాలు ప్రజల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని తెలిపారు. అతని సేవా దృక్పథం నేటి యువతకు స్పూర్తి దాయకంగా నిలుస్తుందని, అందుకే యువత అతని అడుగుజాడల్లో నడుస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులులక్ష్మణ్ నాయక్, అనిల్ యాదవ్, అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్ పర్సన్ లక్ష్మి, భాస్కర్, యాదగిరి, కొమురయ్య, సంపత్, సంతోష్ నాయక్, సంతు, శివ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

తొలిఅడుగు, చిన్నకోడూరు, డిసెంబర్ 28 : చిన్నకోడూర్ మండల పరిధి రామునిపట్ల గ్రామంలోని మల్యాల కవిత వయస్సు(26) గత వారం ప రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నిరుపేద కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జరాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లం చంద్ర, ఆకుల పరుశరాములు, శివకుమార్, చెట్టుపల్లి భానుచందర్, కూరపాటి నరేష్ , రజక సంఘం ప్రధాన కార్యదర్శి మల్యాల స్వామి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లయ్య కుటుంబానికి విప్ పరామర్శ



తొలి అడుగు, ధర్మపురి, డిసెంబర్ 28 : ధర్మపురి నియోజకవర్గం ఎండపెల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన సంకటి మల్లయ్యకు చెందిన 20 గొర్రెలు కుక్కల దాడిలో ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకొన్నారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర 3వ జాతీయ మహాసభలి



తొలిఅడుగు, జనగామ, డిసెంబర్ 28 : జనగామ జిల్లా కేంద్రంలో రేపు ఆదివారం ఎన్.ఎం.ఆర్ గార్డెన్ లో జరిగే తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర 3వ జాతీయ మహాసభ అధ్యక్షుడు నడిమిటి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ మరియు జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు నడిమిటి శ్రీనివాస్ రజక మాట్లాడుతూ.. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర 3వ మహాసభ ను నిర్వహించడం జరుగుతుంది. జిల్లా పోలీస్ యంత్రాంగం స్థానిక ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధుల ఆహ్వానిస్తూ న్నమని తెలిపారు..జిల్లా కేంద్రంలో రాష్ట్ర 3వ మహాసభను విజయవంత చేయాలని ఆయన కోరారు.. రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న 33జిల్లాల నుంచి జనగామ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర మూడో మహాసభను ద్విగ్విజయం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక అన్నారు.. రాష్ట్రంలో ఉన్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రజక కులస్తులు మేధావులు విద్యావంతులు వృత్తిదారులు యువత కళాకారులు న్యాయవాదులు మహిళలు అధిక సంఖ్యలో హాజరై రజక జాతి ఉనికి చటాలన్నారు.. ఈ మహాసభను రాష్ట్ర కమిటీ మరియు జిల్లా అధ్యక్షుడు ఎదునూరి నరేష్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ మరియు మాజీ కౌన్సిలర్ ఉల్లెంగుల నవ్య శ్రీ, నర్సింగ్, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, విన్నలపురం జలంధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళామండలి యామంకి యుగేందర్, పట్టణ సీనియర్ నాయకుడు కొలిపాక నరసింహ, సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షుడు చింతకింది కరుణాకర్, జనగామ జిల్లా సంయుక్త కార్యదర్శి పుల్లెంగుల చంద్రశేఖర్, జిల్లా ముఖ్య సలహాదారుడు మడేల పాటీ రమేష్, మెంతిని కిష్టయ్య, లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాల మంజూరులో సర్వేను వేగవంతం చేయాలి

**– రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

తొలిఅడుగు, పాల్వంచ, డిసెంబర్ 28 : తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న ఇందిరమ్మ పక్కా గృహాల మంజూరులో సర్వే అధికారులు సర్వేను వేగవంతం చేయాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శనివారం పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కమీషనర్ సుజాత ను కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్ధానాల్లో ఇచ్చిన పేదలకు 5 లక్షలతో ఇంటి నిర్మాణానికి సాయం హామీ మేరకు ప్రజాపాలన సభలలో దరఖాస్తులు స్వీకరించిందన్నారు. మంజూరు విషయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సర్వే టీం చర్యలు చేపట్టాలని కొత్వాల అన్నారు.

లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు ః– కొత్వాల

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుని వివరాలు సేకరించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారనీ, సర్వేలో ఆలస్యమైనా ఆందోళన చెందవద్దనీ కొత్వాల అన్నారు. లబ్ధిదారుని ఇంటి స్థలంకు సంబందించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లేకున్నా సాదాబైనామా, ఎగ్రిమెంట్ డాక్యూమెంట్లతో మంజూరు చేసేలా అధికారులను కోరామన్నారు. దరఖాస్తుదారు అడ్రస్ దొరకక పోయినా, దానిపై విచారించి ప్రతి ఒక్క దరఖాస్తును సర్వే చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, ఎల్డీఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణ, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, కాపా శ్రీను, %ాఖ% చాంద్ పాషా, ఉండేటి శాంతివర్ధన్, మాలోత్ కోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 28 : నర్సాపూర్ 2 వార్డ్ డబుల్ బెడ్ రూమ్ కాలనికి చెందిన ఉడుగుల శ్రీహరి (33) తండ్రి శ్రీనివాస్ కు ఆర్థిక సహాయం చేసిన సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు జ్యోతి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ %ఉ% చైర్మన్ మరియు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మంద పాండు గారి సహకారంతో నర్సాపూర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీకి చెందిన ఉడుగుల శ్రీహరి గుండెపోటుతో అతి చిన్న వయసులో మరణించడం జరిగింది.ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేనందున స్థానికులు ఈ విషయాన్ని ఎర్రబోలు రాజిరెడ్డికి తెలుపగానే వెంటనే వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ ఎర్రబోలు రాజిరెడ్డి ఓబిసి సెల్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీత బాలు చందిరెడ్డి మహేష్ రెడ్డి మోత్కూరి శ్రీనివాస్ శ్రీనివాస్ గౌడ్ వార్డు అధ్యక్షులు నాయిని సాయిమల్లు ఉపాధ్యక్షులు బండారి కనకరాజు ,పద్మశ్రీ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు బద్రి భవాని కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**– బీడీఎస్ఎఫ్ డిమాండ్**



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 28 : సమగ్ర శిక్షణ ఉద్యోగుల ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలి. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు కొనసాగుతున్న 19వ రోజు బీడీఎస్ఎఫ్, బి ఎఫ్ టి యు, ఎంహెచ్పిఎస్, సంపూర్ణ మద్దతు ఇవ్వటం జరిగింది. విద్యార్థులకు విద్య అందే విధంగా చూడాలి. ఈ సందర్భంగా బి డి ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బేట ఆనంద్ మాట్లాడుతూ సమగ్ర శిక్షణ ఉద్యోగులకు ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి రాగానే రెగ్యులరైజేషన్ చేస్తామని చెప్పినట్లుగా ఈ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20000 మంది ఉన్నారని, వారి డిమాండ్స్ వారికి జీవిత బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఆరోగ్య బీమా గా 5 లక్షల రూపాయలు సౌకర్యం కల్పించాలని మహిళా ఉద్యోగులకు 180 రోజుల తో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని అదేవిధంగా రెగ్యులరైజేషన్ చేసి సమగ్ర శిక్షణ ఉద్యోగు లవి ఏవైతే న్యాయమైన డిమాండ్లు ఉన్నాయో ఈ రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చించి నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎఫ్ టు యు సిద్దిపేట జిల్లా కన్వీనర్ శివరాత్రి శ్రీనివాస్, ఎమ్ హెచ్ పి ఎస్ ఎండి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజాలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వం లక్ష్యం

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు బురమోని తిరుపతయ్య యాదవ్ మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం హాస్పిటల్ బిల్స్ స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఇవ్వడంతో వారి సహకారంతో మంజూరైన 60 వేల రూపాయలు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును వారి కుటుంబ సభ్యులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి మాజీ ఎంపీటీసీ ఎం అంబాజీ మాజీ ఉపసర్పంచ్ లు ఎం.ఏ. అజీజ్, బి నర్సింలు , సీనియర్ నాయకులు ఏ వెంకట్ రెడ్డి , టి కృష్ణయ్య గౌడ్, ఏం అశోక్ , సి .వెంకటరమణారెడ్డి,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, యువ నాయకులు వి. రాజు, పులిజాల విష్ణు, చింతకాయల లక్ష్మణ్, కటికల చెన్నయ్య, కే జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతకుమారి



తొలి అడుగు, ధర్మారం, డిసెంబర్ 28 : మండలంలోని చావనపల్లి గ్రామానికి కి చెందిన బందరి ప్రశాంత్ – సరిత వివాహానికి చామనపల్లి గ్రామానికి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ సతీమణి శ్రీ కాంతకుమారి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్న, పాస్టర్లు వి. దేవిడ్, కె.అబ్రాహాము దేవయ్య ఎన్. సమూయేలు, ఎం.మేషేక్ పాల్, మధు యోహాను శాంతికుమార్, బి. యేసుదాస్ పాస్టరమ్మ బి. మేరి తదితరులు పాల్గొన్నారు


## ఘనంగా ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ జన్మదిన వేడుకలు



తొలి అడుగు పరవాడ డిసెంబర్ 28 : పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ జన్మదిన వేడుకలు స్థానిక వై.సి.పి పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ శ్యాం సుందర్ ఆధ్వర్యంలో మండల అధికారులు, వారి సిబ్బంది తో కలిసి వారి సమక్షంలో కేక్ కట్ చేయించి, పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పైల వెంకట పద్మ లక్ష్మీ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీఓ శ్యాం సుందర్, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్స్‌లో కోటి ఉద్యోగాలు

న్యూఢిల్లీ, తొలి అడుగు,: ఉద్యోగ కల్పనలో ఎలక్ట్రానిక్స్ రంగం దూసుకుపోతున్నది. వచ్చే మూడేండ్లలో ఈ రంగంలో 1.2 కోట్ల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని టీమ్‌లీజ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. వీరిలో 30 లక్షల మంది ప్రత్యక్షంగాను, మరో 90 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని పేర్కొంది. ప్రత్యక్షంగా ఉపాధి లభించనున్నవారిలో 10 లక్షల మంది ఇంజినీర్లు, 20 లక్షల మంది ఐటీఐ ప్రొఫెషనల్స్, 2 లక్షల మంది కృత్రిమ మేధస్సు, మెషిన్‌లెర్నింగ్, డాటా సైన్సెస్, నాన్–టెక్నికల్ విభాగానికి చెందిన 90 లక్షల మందికి ఉపాధి లభించనున్నది.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# ప్రజా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

**– సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య**

తొలి అడుగు, ఘనపూర్ స్టేషన్, డిసెంబర్ 28 : ప్రజా పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని కాబట్టి పార్టీ కార్యకర్తలు శ్రేణులు సైనికుల్లా పని చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య గారు పిలుపునిచ్చారు. ఘనపూర్ మండల కేంద్రంలోని మా గార్డెన్స్ లో సిపిఎం రెండవ రోజు ప్రతినిధుల సభకు అధ్యక్ష వర్గంగా రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బూడిద గోపి, మునిగెల రమేష్ వ్యవహరించారు. ఈ సందర్భంగా లిముఖ్య అతిథిగా మహాసభ పర్యవేక్షకులుగా హాజరైన జి నాగయ్య మాట్లాడుతూ...

దేశంలో బిజెపి పార్టీ అధికారంలో వచ్చిన నాటినుండి ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించకుండా నీరుగారుస్తున్నటువంటి పరిస్థితి ఉందని నిరుద్యోగం తీవ్ర స్థాయిలో పెరుగుతుందని, దేశంలో నిరుపేదలో కార్మికుల కర్షకులపై పన్నుల బారాలను మోపుతూ సంపన్నుల కోసం ప్రతి బడ్జెట్ సమావేశాల్లో లక్షల వేల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తున్నటువంటి పరిస్థితి ఉన్నదని రైతాంగం సంవత్సరం పాటు ఢిల్లీ చుట్టూ 13 నెలల పాటు 5 లక్షల మంది రైతులు అక్కడే గుడారాలు ఏర్పాటు చేసుకుని వండుకొని భార్యా పిల్లలు అనేకమంది పోరాటం చేసిన ఫలితంగా తెచ్చిన రైతు వ్యతిరేక నల్ల వ్యవసాయ మూడు చట్టాలను భారత పార్లమెంటు సాక్షిగా ఉపసంహరించుకుంటున్నట్లు దేశ రైతాంగానికి మూడు క్షమాపణలు చెప్పిన పరిస్థితి ఉన్నదని కానీ ఎన్నికలు సమీపిస్తున్నాయని గ్రహించి దేశ రైతాంగానికి ప్రధానమంత్రి రాతపూర్వకంగా హామీని ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయని కారణంగా తిరిగి దేశ రైతాంగం ఢిల్లీ చుట్టుపక్కల హరియాన పంజాబ్ ఉత్తరప్రదేశ్ రైతాంగం పోరాటాలను ప్రారంభించారని అమర నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారని మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా రైతాంగానికి స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం గిట్టుబాటు ధరలు చట్టం చేయాలని అదేవిధంగా ఫసల్ బీమా యోజన రైతులకు అనుకూలంగా మార్చాలని కిసాన్ సామాన్ నిధి సంవత్సరానికి 10000 రూపాయలకు పెంచాలని దేశవ్యాప్తంగా రైతాంగ రక్షణ కోసం దేశవ్యాప్తంగా రుణ విమోచన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంపై దాడి రాజ్యాంగ విలువల మీద దాడి రాజ్యాంగం మీద దాడి ప్రజాస్వామ్యం లౌకిక తత్వం పై దాడి ప్రాంతీయ పార్టీల మీద దాడి మొత్తం భారతదేశ మస్తిత్వంపై మత విశ్వాసాలపై మతసామరస్యంపై దాడి చేస్తూ మతోన్మాద ధోరణులను పెంపొందిస్తూ భారతదేశ అస్తిత్వంపై దాడి చేస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపిని నిలువరించడం కోసం వామపక్షా పార్టీలతో కలిసి ఐక్య ఉద్యమాలను ఉధృతం చేయాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు అదేవిధంగా బ్రిటిష్ నాటి నుండీ ఉన్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చి పని గంటల విధానాన్ని తెలుసు యూనియన్లు పెట్టుకునే హక్కు లేకుండా కట్టు బానిసలుగా చేయడం కోసం మోడీ ప్రభుత్వం అంబానీ అదానీ ద్వయంతో కలిసి ఈ దేశాన్ని, సహజ వనరుల ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని అప్పనంగా అప్పగిస్తుంది ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో కోట్లాది రూపాయల నిధులను ఎన్నికలలో ఏవీఎం మిషన్ ప్రజలు వేసిన ఓట్ల కంటే లక్షలాది ఓట్లు ఎక్కువగా లెక్కిస్తున్నారంటే ప్రజాస్వామ్యాన్ని స్వతంత్ర ఎన్నికల సంఘాన్ని , ఈడి వంటి రాజ్యాంగ సంస్థను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు ఈ లికార్యక్రమంలో జనగామ జిల్లా నిర్మాణ గైడ్ కామ్రేడ్ ఎండి అబ్బాస్ గారు జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య సింగారం రమేష్ సాంబరాజు యాదగిరి బోట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్ సుంచు విజయేందర్ భూక్యా చందు నాయక్ బెల్లంకొండ వెంకటేష్, చిట్యాల సోమన్న కోడేపాక యాకయ్య బోడ నరేందర్ పోతకనూరి ఉపేందర్ ఎండి అజారుద్దీన్ ఎండి షబానా ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోతు ధర్మదీక్షం గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్ మండల కార్యదర్శి మాచర్ల సారయ్య గుండెబోయిన రాజు గంగాపురం మహేందర్ సాదం రమేష్ ,నర్సింలు ఆఫీస్ కార్యదర్శి సౌందర్య సుమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు




## ముత్యాలమ్మపాలెం లో రోడ్డులు ఎంక్వైరీ చేసిన ఎం.పి.డి.ఓ శ్యామ్ సుందర్

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 28 : పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామంలో పంచాయతీ లో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న సీసీ రోడ్డులు పై జిల్లా అధికారులకు అందిన పిర్యాదులు ఆధారంగా గ్రామాలలో శుక్రవారం నాడు పరవాడ మండల పరిషత్తు అధికారి శ్యామ్ సుందర్ మరియు పంచాయతీ విస్తరణ అధికారి దర్మరావు మరియు పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ ఆఫీస్ వచ్చి వీరు పెట్టిన పిర్యాదులు ఆధారంగా సీసీ రోడ్డు లను చూపించండి రండి అని గ్రామంలోకి వెళ్ళగా అధికారులు వీరు చేసిన ఆరోపణలు నిజమని నిరూపించాలసిన పిర్యాదు దారులు అయిన అర్జిల్లి అప్పలరాజు,మోస రామకృష్ణ ,సూరాడ బంగారు రాజు ,అర్జిల్లి నూకరాజు , గ్రామంలో రోడ్డులును చూపించండి అని అధికారులు కోరాగా రోడ్డులు దగ్గరకు రాకుండా గ్రామస్థులు తిరుగుబాటు చెసి దాడి చెస్తారని భయపడి గ్రామంలోకి రాకుండ ఈ పిర్యాదు దారులు గ్రామంలో తప్పించుకొని ఎంక్వైరీకి రాకుండా పారిపోవడం జరిగింది అనంతరం అధికారులు గ్రామ ప్రజలు సమక్షంలో అన్ని రోడ్డులును స్కూన్నంగా పరిశీలించి ఈ రోడ్డులు అన్నికూడ ముత్యాలమ్మపాలెం ,దిబ్బపాలెం గ్రామ ప్రజలకు అత్యంత అవసరమైన రోడ్డులను చూసి గ్రామ పంచాయతీకి కృతజ్ఞతలు తెలియచేసారు. విచారణ ముగించి వెళ్లారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు ఎంపిటీసి అర్జిల్లి దేవిరవి ,మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న ,మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు ,మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు ,హైస్కూల్ చైర్మన్ అర్జిల్లి కృష్ణ ,మత్స్యకార నాయకులు కోవిరి పెద్ద ముత్యాలు ,వాసుపల్లి తాతారావు ,సూరాడ ముత్యాలు ,కోవిరి సోములు ,గనగళ్ళ కోదండరావు,మైలపల్లి బంగారురాజు ,బోంది సత్తియ్య,చింతకాయల బుజ్జి ,గ్రామ సచివాలయం సిబ్బంది ,తదితరులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అధికారులంతా అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలి

**– ఎంపీపీ పోచమ్మ**



జీలుగుమిల్లి–తొలి అడుగు : అధికారులంతా అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కె పోచమ్మ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం సర్వసభ్య సమావేశం. ఎంపీపీ కోర్స పోచమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు పెద్దపేట వేస్తున్నామని ఆమె తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో సిసి రోడ్లు పూర్తి చేస్తున్నామని ఆమె తెలిపారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఎంపీటీసీ నాలి శ్రీను, సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తిక్కవానిపాలెం లో శరవేగంగా జరుగుతున్న సీసీ రోడ్డులు పనులు సర్పంచ్ : చేపల మసేను

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 28 : పరవాడ మండలం తిక్కవానిపాలెం పంచాయతీలో 36 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని స్థానిక సర్పంచ్, చేపల మసేను శనివారం మీడియాకు తెలిపారు.అభివృద్ధి పనుల్లో భాగంగా తిక్కవానిపాలెం గ్రామంలో బీచ్ నుండి గ్రామంలోకి సిమెంట్ రోడ్లు, రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ,స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సంకల్పంతో గ్రామాలలో అభివృద్ధి శరవేగంతో జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు సూరాడ ఎర్రయ్య, స్థానిక ఎంపిటీసి సూరాడ బంగారురాజు ,వార్డు మెంబరులు ,చేపల ప్రసాద్, మెరిగి ముత్యాలనాయుడు,చేపల సత్యవతి ,గ్రామ నాయకులు మెరిగి రాజు పండు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారమే గ్రామ రెవెన్యూ సదస్సు లక్ష్యం - సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ కాసులు




తొలి అడుగు పరవాడ డిసెంబర్ 28 : పరవాడ మండలం ఈ బోనంగి లో సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ కాసులు అధ్యక్షతన శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులు నుండి 24 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ కాసులు మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని, గ్రామాల్లో చాలా కాలం నుంచి భూ సమస్యలు ఉన్నాయని వాటి ప్రక్షాలను కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సదస్సుతో రి సర్వే లోపాలు , పేర్ల తప్పులు, అడంగల్, వన్ బి, వంటి సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల అర్జీలను నెల రోజుల్లో అవన్నీ అధికారులు పరిష్కరిస్తారని తెలిపారు.గత ప్రభుత్వంలో భూముల అక్రమాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మీ అభివృద్ధి కోసం ఈ సంక్షేమం కోసం మీ రక్షణ కోసం కూటమి ప్రభుత్వం శ్రమిస్తుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండో సంతకం తో ల్యాండ్ టైటిలింగ్ ఆక్ట్ రద్దు చెయ్యడం జరిగింది అని తెలిపారు. ఈ సభల ద్వారా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, ఎంపిటిసి గొర్లి వరలక్ష్మి ఎరుకనాయుడు, ఉప సర్పంచ్ మేడిశెట్టి వెంకటరావు, పరవాడ రీ సర్వే డి.టి, విఆర్వో శ్రీకాంత్, మరియు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# జంగారెడ్డి గూడెం లో మండల సర్వసభ్య సమావేశం




జంగారెడ్డిగూడెం తొలి అడుగు డిసెంబర్ 28వ తేదీన, : శనివారం జంగారెడ్డిగూడెం మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొదమ జ్యోతి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులతో అధికారులతో కలిసి అంతా పని తెలియజేశారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయా గ్రామ పంచాయతీలలో సంక్షేమ పథకాల అమలవుతున్న తీరును ప్రజా ప్రతినిధుల ద్వారా తెలుసుకొని, ఎప్పటికల్లా సమస్యను పరిష్కరిస్తారు ఎంపీటీసీలకు సర్పంచ్లకు అధికారులు తెలియజేయాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన విషయాలను అధికారుల దొర చర్చించారు. ప్రజా ప్రతినిధులు ప్రజల కోసం సేవ చేస్తారని వారు చెప్పిన సమస్యల పట్ల అంకితభావంతో అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. సమస్యలు పరిష్కరించడంలో శాసనసభ్యులను అభినందించిన వైసీపీ సర్పంచులు, త్వరలో నియోజకవర్గానికి ఇండస్ట్రీ పార్కులు తెచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను మండల స్థాయి అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేయాలని చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ప్రజా ప్రతినిధులకు సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మొదలైన అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదంగా సాగింది.

# అగేపే ఆశ బాబు ఆధ్వర్యంలో వీల్ చైర్ పంపిణీ



జంగారెడ్డిగూడెం తొలి అడుగు : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్నం స్వరపరాజు కాలనీలో అగ్రైపే స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల సేవా పురస్కార గ్రహీత బిరుదు గట్ల ఆశి బాబు ఆధ్వర్యంలో శనివారం ఉదయం నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలో డాంకీ నగర్ కు చెందిన వేములపూడి నాగలక్ష్మి కుమార్తె వెంకటలక్ష్మికి హైదరాబాదుకు చెందిన హైదరాబాదుకు చెందిన సిహెచ్ విజయ్ శ్రీ కుమారుడు పిత్రం ద్రవ్య సహాయంతో 30 వేలు విలువగల వీల్చైరను ఆశ బాబు అందజేశారు. ఆశి బాబు మాట్లాడుతూ పట్నంలోని డాంకినర్ చెందిన వెంకటలక్ష్మికి 22 సంవత్సరా లా, వయసు కలిగి ఎదుగుదల మానసికంగా శరీరకంగా లేక మంచానికే పరిమితమై పూర్తిగా తల్లి సంరక్షణలో జీవిస్తున్న నేపథ్యంలో, కరాణా విపత్తులో తండ్రిని కోల్పోయిన దుస్థితి స్థానిక సంఘ సేవకులు నెల పోలు ప్రభాకర్ రావు తమ దృష్టికి తీసుకురావడంతో పిత్రావెతరులతో వీల్ చైర్ ని అందించామని తెలిపారు. తమ విజ్ఞప్తికి స్పందించి వీల్ చైర్ను అందించిన అగేప స్వచ్ఛంద సంస్థకు వ్యవస్థాపకులు ఆశ బాబుకు, దాత పిత్రం కు నేలపోలు ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజికవేత్త కే ఎల్ ఎం ధనకుమార్ మాట్లాడుతూ వైకల్యం నేను బాధితులకు అండగా ఆసుబాబు మాస్టారు తమ మాతృమూర్తి కాంతమ్మ మరియు కుటుంబ సభ్యులకు సహకారంతో నిలవడంతో, ఎందరో వైకల్య బాధితులకు ఆత్మకైర్యాన్ని అందించడం ఆదర్శమని ఆశ బాబు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఓడ రామ్ గోపాల్ కార్యదర్శి భవిరిశెట్టి హనుమాన్ తిలక్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మాబు సుభాని తదితరులు పాల్గొన్నారు

# పార్టీ కార్యాలయం కూల్చడం పిరికిపంద చర్య

**– సిపిఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు**




తొలి అడుగు జంగారెడ్డిగూడెం డిసెంబర్ 28: , బుట్టాయిగూడెం మండలం కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయం కూల్చివేత వెనక పిరికిపందల హస్తం ఉందని ఇటువంటి పిరికిపందల చర్యలకు సిపిఐ అదరదని బెదరదు అని భవిష్యత్తులో ఈ దుర్మార్గపు చర్యకు పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయని సిపిఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు హెచ్చరించారు. శనివారం సిపిఐ జంగారెడ్డిగూడెం మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ అవర్భవించిన రోజున పార్టీ కార్యాలయం ప్రారంభానికి సిద్ధం చేసుకున్న తరుణంలో కొందరు దుష్టుల పన్నాగంలో రెవెన్యూ పోలీస్ అధికారులు పావులుగా మారి కష్ట జీవుల శ్రమ ఫలితంతో నిర్మించుకున్న కార్యాలయాన్ని ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, దుర్మార్గంగా ఎమ్మార్వో వ్యవహరించి పార్టీ కార్యాలయాన్ని దగ్గరుండి మరీ కూల్చి వేశారని అన్నారు. పార్టీ కార్యాలయం కూల్చి వేసామని సంబరపడుతున్న అధికారులకు వారి వెనక ఉన్న కొన్ని దుష్టశక్తులకు భవిష్యత్తులో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. పార్టీ కార్యాలయాన్ని కూల్చివేసిన ఎమ్మార్వో ను వెంటనే పార్టీ కార్యాలయం నిర్మించి ఇవ్వాలని, లేనిపో గిరి పుత్రుల ఆక్రోసానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. పార్టీ కార్యక్రమాలు అక్కడ నుండే జరుగుతాయని తిరిగి పార్టీ కార్యాలయం నిర్మాణం అక్కడే జరుగుతుందని, పిరికిపందలు తెరసాటు నుండి కాకుండా బహిరంగంగా ఈ దుష్టశరకు ఎందుకు పాల్పడ్డారు తెలపాలని ఆయన అన్నారు. కార్యాలయం కూల్చివేతలో పాల్గొన్న తహసిల్దార్ విఆర్ఓ ఇతర అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా సిపిఐ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు వెంటనే వ్యక్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జంగారెడ్డిగూడెం మండల నాయకులు సుంకర రాధాకృష్ణ, పి బాలకృష్ణ, లొట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక







# మహేశ్‌తో బాలీవుడ్ బ్యూటీ.. నిజమేనా..

తొలిఅడుగు, సినిమా : హీరోగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో ‘‘ఎస్ఎస్ఎంబీ 29’ రానున్న సంగతి తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన కొన్ని అప్‌డేట్‌ల సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించనున్నట్లు గతంలో వార్తలు జోరుగా ప్రచారం అయ్యాయి. ఇప్పుడు మరో నటి పేరు తెరపైకి వచ్చింది. బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా పేరు ఇప్పుడు తెరపైకి వచ్చింది. ఈ సినిమాలో ఆమె నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆమెతో చర్చలు జరిపినట్లు టాక్ వినిపిస్తుంది. ఇందులో హీరోతోపాటు హీరోయిన్ ప్రాతకు ప్రాధాన్యం ఉంటుందని ప్రియాంక అయితే ఆ పాత్రకు న్యాయం చేయగలరని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఆమెను కథానాయికగా తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు టాక్ నడుస్తోంది. ప్రియాంక కూడా ఈ సినిమాలో నటించేందుకు ఆసక్తిగా ఉన్నారట. ఈ పాత్ర కోసం ఆమె ప్రిపరేషన్ కూడా మొదలు పెట్టారని సోషల్ మీడియాలో పోస్ట్‌లు కనిపిస్తున్నాయి. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఏప్రిల్ నుంచి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. అయితే ఇలాంటి పోస్ట్‌లు చూసి విసిగిపోయిన అభిమానులు మాత్రం అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. సినిమా టికెట్లు ఈ చిత్రంలో భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటిదాకా చూడని, ఎవరూ చూపించని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించబోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు విదేశీ భాషల్లో దీనిని అనువదించనున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# యూట్యూబ్‌ను షేక్ చేస్తోన్న గోదారి గట్టు సాంగ్.. వెంకీమామ దెబ్బకు రికార్డులు బ్రేక్..




తొలిఅడుగు, సినిమా :గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఓ సాంగ్ మారుమోగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఎక్కడ విన్నా అదే పాట వినిపిస్తుంది. “గోదారి గట్టు మీద రామ సిలకవే” సాగే ఈ పాట అటు యూట్యూబ్ లో మిలియన్ వ్యూస్ తో దూసుకుపోతుంది. ఈ మెలోడిని రమణ గోగుల, మధుప్రియ పాడారు. ఇక భాస్కర భట్ల ఈ పాటను అద్భుతంగా రాశారు. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం ఇప్పుడు ప్రతి ఒక్కరిని మెస్మరైజ్ చేస్తోంది. కొన్ని రోజుల క్రితం విడుదలైన ఈ పాటకు అడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. చాలా కాలం తర్వాత వెంకీకి రమణ గోగుల పాట పాడడం.. అది కూడా మెలోడీ కావడంతో నెటిజన్స్ మస్త్ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ పాట ఇప్పుడు యూట్యూబ్ లో రికార్డ్స్ బ్రేక్ చేస్తుంది. వెంకటేశ్, ఐశ్వర్య రాజేష్ మధ్య ఉన్న అందమైన కెమిస్ట్రీని చూపించే ఈ పాట విజువల్స్ సైతం ఆకట్టుకున్నాయి. ఈ సాంగ్ కేవలం 3 వారాల్లోనే 50 మిలియన్ వ్యూస్ సాధించిన వేగవంతమైన పాటగా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ పాట ఇన్ స్టా రీల్స్ లో తెగ ట్రెండ్ అవుతుంది. చిన్న, పెద్ద ఈ పాటకు తమదైన స్టైల్లో స్టెప్పులేస్తున్నారు. ప్రస్తుతం ఈ సాంగ్ సోషల్ మీడియాలో దూసుకుపోతుంది. ఈ క్రమంలోనే ఇప్పుడు డిసెంబర్ 30న విడుదల కానున్న మూడో పాటపై మరింత ఆసక్తి ఏర్పడింది. ఈ పాటను స్వయంగా వెంకటేశ్ పాడడం విశేషం. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేష్ నటించిన లేటేస్ట్ చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా వస్తున్న ఈ చిత్రంలో మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేశ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా నిర్వహిస్తుంది చిత్రయూనిట్.

# శృతి హాసన్ బరిలో దిగింది..

తొలిఅడుగు, సినిమా :తలైవా రజనీకాంత్ నుంచి ఈ ఏడాది వచ్చిన ‘లాల్ సలామ్’ ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోగా, తదుపరి చిత్రంగా వచ్చిన ‘వేట్టయాన్’ మంచి సక్సెస్ అందుకుంది. ప్రస్తుతం ‘కూలీ’ చిత్రంలో నటిస్తున్నారు. లోకేశ్ కనకరాజు దర్శకత్వం వహిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో నాగార్జున, సత్యరాజ్, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.సినిమా టికెట్లు ఇందులో భాగంగా రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమాకి కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. తాజాగా సెట్‌లో శ్రుతిహాసన్ అడుగుపెట్టారు. ఆమెతోపాటు జూనియర్ ఆర్టిస్టులపై ఈ సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ కథానాయకుడు ఆమిర్ ఖాన్ అతిథి పాత్రలో మెరవనున్నారు. వచ్చే ఏడాది విడుదల కానుంది చిత్రం.



# హృద్యమైన ప్రేమకథ



తొలిఅడుగు, సినిమా :గత ఏడాది తమిళంలో విడుదలైన ‘డా..డా’ చిత్రం మంచి విజయం సాధించింది. కవిన్, అపర్ణదాస్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమాను జేకే ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నిర్మాత నీరజ కోట తెలుగులో ‘పా..పా’ పేరుతో విడుదల చేయబోతున్నారు. జనవరి 3న ప్రేక్షకుల ముందుకురానుంది. ‘తండ్రీకొడుకుల సెంటిమెంట్‌తో ఈ సినిమాను తెరకెక్కించారు. హృదయాన్ని స్పృశించే భావోద్వేగాలుంటాయి. కథానుగుణంగా చక్కటి పాటలు కుదిరాయి. లవ్, ఎమోషన్స్, కామెడీ ప్రధానంగా ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది’ అని నిర్మాత తెలిపారు. భాగ్యరాజా, వీటీవీ గణేష్, ఐశ్వర్య, ప్రదీప్‌శక్తి తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: జెన్ మార్టిన్, దర్శకత్వం: గణేష్ కె బాబు.

## మెల్‌బోర్న్‌సెంచరీ వీరుడు నితీష్‌రెడ్డికి ఏసీఏ భారీ నజరానా



తొలిఅడుగు, అమరావతి : మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బాక్సింగ్ డే టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్‌లో శనివారం మూడో రోజు సెంచరీ చేసిన విశాఖ కుర్రాడు నితీష్‌రెడ్డిని ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్(ఏసీఏ) అభినందిస్తూ నజరానా ప్రకటించింది. ఏసీఏ తరుఫున రూ.25 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తామని ఏసీఏ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ ప్రకటించారు.త్వరలోనే సీఎం చేతుల మీదుగా నగదు బహుమతిని అందిస్తామని వెల్లడించారు. దేశంలోనే అత్యాధునిక వసతులతో అమరావతిలో స్టేడియాన్ని నిర్మిస్తామని తెలిపారు. ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడేలా విశాఖ స్టేడియం సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు . ఏపీకి కూడా ఐపీఎల్ టీమ్ ఉండేలా ఏసీఏ ఆలోచన చేస్తోందని అన్నారు. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి కష్టాల్లో ఉన్న జట్టును నితీష్‌రెడ్డిఆదుకున్నాడు. సీనియర్లంతా నిరాశపర్చినా ఆసీస్ బౌలర్లను ఆడుకున్నాడు. ఒక సిక్స్, 9 ఫోర్లతో సెంచరీతో కదం తొక్కాడు. ఆల్‌రౌండర్లు జడేజా, సుందర్ సహకారంతో జట్టు స్కోరును 350 దాటించాడు. 99 రన్స్ వద్ద ఫోర్ కొట్టి టెస్టుల్లో ఘనంగా తొలి సెంచరీ నమోదుచేశాడు. ఈ సందర్భంగా ప్రేక్షకుల్లో ఉన్న నితీశ్ తండ్రి భావోద్వేగానికి లోనయ్యారు. కుమారుడి శతకం చూసిన ఆనందంతో కన్నీరు పెట్టుకున్నారు. ఎనిమిదో స్థానంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి నితీష్‌రెడ్డి 104 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

## సాహో నితీశ్..



తొలిఅడుగు,మెల్‌బోర్న్: తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (176 బంతుల్లో 105 నాటౌట్, 10 ఫోర్లు, 1 సిక్స్) వీరోచిత శతకంతో బాక్సింగ్ డే టెస్టులో భారత్ ఫాలోఆన్ గండాన్ని తప్పించుకోవడమే గాక మ్యాచ్‌పై పట్టు సాధించే ఆశలనూ మెరుగుపరుచుకుంది. నితీశ్‌తో పాటు వాషింగ్టన్ సుందర్ (162 బంతుల్లో 50, 1 ఫోర్) చరిత్రాత్మక ఇన్నింగ్స్ ఆడి భారత్‌ను ఫాలోఆన్ గండం నుంచి గట్టెక్కించడమే గాక కంగారూల ఆధిక్యాన్ని గణనీయంగా తగ్గించారు. ఈ ఇద్దరి పోరాటంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్.. 116 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ సేన ఇంకా 116 పరుగులు వెనుకబడి ఉంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి నితీశ్‌కు అండగా సిరాజ్ (2 నాటౌట్) క్రీజులో ఉన్నాడు.

### చరిత్రాత్మక పోరాటం

ఆస్ట్రేలియాతో టెస్టులు అంటే ఈడెన్ గార్డెన్‌లో లక్ష్మణ్, ద్రావిడ్ రికార్డు భాగస్వామ్యం.. కంగారూల గడ్డపై సచిన్, కోహ్లి శతక గర్జన.. గబ్బాలో రిషభ్ పంత్ మెరుపులు.. గత రెండు పర్యటనలలో పుజారా డిఫెన్స్ గుర్తొస్తాయి. వీటికేమాత్రం తీసిపోకుండా మెల్‌బోర్న్‌లో నితీశ్, సుందర్ చరిత్రాత్మక ఇన్నింగ్స్‌లు ఆడారు. ఓవర్‌నైట్ స్కోరు 164/5తో మూడోరోజు ఆట ఆరంభించిన భారత్.. ఆరంభంలోనే రిషభ్ (28) వికెట్‌ను కోల్పోయింది. సిరీస్‌లో చెత్త ఆటతో విమర్శల పాలవుతున్న పంత్.. మళ్లీ ఓ చెత్త షాట్ ఆడి పెవిలియన్ చేరాడు. స్కోరుబోర్డుపై మరో 30 పరుగులు చేరగానే జడేజా (17) కూడా నిష్క్రమించాడు. ఈ క్రమంలో వాషింగ్టన్‌తో జతకలిసిన నితీశ్.. ఎంసీజీలో కంగారూలకు కొరకరాని కొయ్యగా మారాడు. ఆసీస్ బౌలర్లకు ఏమాత్రం అవకాశమివ్వకుండా నిలకడ ప్రదర్శించాడు. క్రీజులో నిలదొక్కుకునేదాకా షాట్ల జోలికి పోలేదు. లియాన్ బౌలింగ్‌లో లాంగాన్ మీదుగా భారీ సిక్సర్ బాదిన అతడు.. ఒక్కో పరుగును కూడగడుతూ స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. మరో ఎండ్‌లో సుందర్ అతడికి పూర్తి సహకారం అందించాడు. ఈ జోడీని విడదీసేందుకు కమిన్స్.. బౌలర్లను మార్చి మార్చి ప్రయోగించినా వారికి ఒక్క అవకాశం కూడా ఇవ్వకుండా జాగ్రత్తపడ్డారు. లంచ్ తర్వాత స్టార్క్ వేసిన ఓవర్లో మూడో బంతిని బౌండరీకి తరలించిన నితీశ్.. తన కెరీర్‌లో తొలి అర్ధ శతకాన్ని 80 బంతుల్లో పూర్తిచేశాడు. మార్ష్ బౌలింగ్‌లో రెండు బౌండరీలు బాదిన అతడు.. లియాన్ బౌలింగ్‌లో ఫోర్ కొట్టి 90లలోకి వచ్చాడు. ఇదే ఓవర్లో సుందర్ 146 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తిచేశాడు. కానీ డ్రింక్స్ విరామం తర్వాత అతడు.. లియాన్ బౌలింగ్‌లోనే స్లిప్స్‌లో స్మిత్‌కు క్యాచ్ ఇవ్వడంతో 127 పరుగుల 8వ వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది.

## లంక చేజేతులా..
## తొలి టీ20లో కివీస్ ఉత్కంఠ విజయం



తొలిఅడుగు డెస్క్ : బే ఓవల్ (మౌంట్ మొంగనుయ్): న్యూజిలాండ్‌తో శనివారం ఉత్కంఠగా జరిగిన తొలి టీ20లో గెలవాల్సిన మ్యాచ్‌లో లంకేయులు చేజేతులా ఓటమి పాలయ్యారు. 173 పరుగుల ఛేదనలో భాగంగా ఒక దశలో 13 ఓవర్లకు 120/0గా ఉన్న లంక.. ఆ తర్వాత అనూహ్యంగా కుప్పకూలి ఓటమిని కొని తెచ్చుకుంది. ఓపెనర్ల శతాధిక భాగస్వామ్యంతో మెరిసినా ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లంతా అలా వచ్చి ఇలా వెళ్లడంతో 20 ఓవర్లలో 164/8 వద్దే ఆగిపోయి 8 పరుగుల తేడాతో ఓడింది. ఫలితంగా పథుమ్ నిస్సంక (60 బంతుల్లో 90, 7 ఫోర్లు, 3 సిక్సర్లు), కుశాల్ మెండిస్ (36 బంతుల్లో 46, 6 ఫో ర్లు, 1 సిక్స్) పోరాటం వృథా అయింది. కివీస్ పేసర్ జేకబ్ డఫ్ఫీ (3/12), మ్యాట్ హెన్రీ (2/28) లంక బ్యాటర్లను కట్టడి చేశా రు. అంతకుముందు డారిల్ మిచెల్ (62), మైఖేల్ బ్రాస్‌వెల్ (59) మెరవడంతో న్యూజిలాండ్.. నిర్ణీత ఓవర్లలో 172/8 స్కోరు సాధించింది.

## ఎలాగూ పాయె! కనీసం దానికైనా వస్తాడంటారా మాస్టరూ? అభిమానుల్లో కొత్త టెన్షన్

తొలిఅడుగు డెస్క్ : మహ్మద్ షమీ గాయం కారణంగా ఆటకు దూరంగా ఉన్నాడు. కోలుకున్న తర్వాత %చీజూా%లో సాధన చేస్తూ జాతీయ జట్టులోకి రాబోమనన్న సంకేతాలు ఇస్తున్నాడు. దేశవాళీ టోర్నమెంట్లలో తన ఫిట్‌నెస్ నిరూపించుకోవడం ద్వారా అభిమానుల్లో నమ్మకం పెంచుతున్నాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో షమీ కీలక పాత్ర పోషిస్తాడా అనేది క్రికెట్ ప్రేమికుల ఉత్కంఠగా మారింది. ఇటీవల భారత స్టార్ బౌలర్ మహ్మద్ షమీని చూడని అభిమానులు, అతని గాయం నుంచి కోలుకొని మళ్లీ మైదానంలో అడుగుపెడతాడా అనే ఉత్కంఠలో ఉన్నారు. వన్డేల్లో అద్భుత ప్రదర్శన చేసిన షమీ, ప్రపంచకప్ తర్వాత గాయంతో ఆటకు దూరమయ్యాడు. ఆ గాయం నుంచి కోలుకుని %చీజూా%లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. దేశవాళీ టోర్నమెంట్లలో నిలకడైన ప్రదర్శనతో తన ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. కానీ అతను పూర్తి స్థాయిలో గాయం నుండి కోలుకోపోవడంతో ఆస్ట్రేలియాతో తో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి దూరమయ్యాడు. దీంతో క్రికెట్ అభిమానులు మరింత నిరాశ చెందారు. అయితే వచ్చే ఏడాది జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి షమీ పూర్తి స్థాయిలో ఫిట్‌గా ఉంటాడా అనే ప్రశ్నకు ఇంకా స్పష్టత లేదు. షమీ ప్రస్తుతం తన గాయానికి తగిన శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుంటున్నప్పటికీ, జాతీయ జట్టులోకి తిరిగి రావడానికి సాధన చేస్తూనే ఉన్నాడు.

